క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీకిట్స్



సేఫ్టీకిట్స్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ అనిత యాదగిరి

బోడుప్పల్: 13వ డివిజన్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి సేఫ్టీకిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో వీరి పాత్ర కీలకమైందన్నారు. వారికి సబ్బులు, నూనెలు, మాస్కులు, రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. నగర పాలక సంస్థ అభివృద్ధి తమవంతు సహకారం అందజేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువు, క్రీడలూ రెండూ ముఖ్యమే..



రన్నర్స్‌గా నిలిచిన పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు

బోడుప్పల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్ కుమార్ అన్నారు. హరిద్వార్‌లో జరిగిన 12వ సబ్ జూనియర్ జాతీయ డ్రాప్ రోబాల్ చాంపియన్‌షిప్‌లో పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచి సిల్వర్ మెడల్స్ సాధించగా వారిని ఆయన అభినందించారు. పోటీల్లో పాల్గొన్న ప్లేయర్లు రణదీప్‌రెడ్డి, రుత్విక్‌రెడ్డి, అద్వైత్‌రెడ్డి, శివ ప్రతీక్, ప్రభాస్, మారియ రవీంచి, సాయిసంకల్ప, సాత్విక్, శుక్రమ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తనూజ, కోచ్‌లు సురేందర్, రెహమాత్ పాల్గొన్నారు.

ఘనంగా బోదాసు రవి పుట్టినరోజు వేడుకలు



బోదాసు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

కుషాయిగూడ: బీఆర్‌ఎస్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నేత బోదాసు రవి పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆయనతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సోచ్ నుంచి సరికొత్త సమ్మర్ కలెక్షన్స్

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ సోచ్.. నగరంలో తమ వేసవి దుస్తుల కలెక్షన్‌ను విడుదల చేసింది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు. చేనేత కళలకు పట్టం కడుతూ కోలమ్ ఆర్ట్‌తో ఎంబ్రాయిడరీ, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో కనిపించే లిప్పన్ మ్యురల్ క్రాఫ్ట్, మ్యూజ్ ఆఫ్ మిర్రర్స్, సంప్రదాయ ఇకత్‌లు.. ఈ కలెక్షన్‌లో భాగం అని వివరించారు.

మన ఆరోగ్యం.. మన బాధ్యత



యోగా తరగతులను ప్రారంభిస్తూ..

మల్కాజిగిరి: మన ఆరోగ్యం మన బాధ్యతగా గుర్తించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రభుగుప్త, సుధాకర్‌గుప్త అన్నారు. బుధవారం ఓల్డ్ మల్కాజిగిరి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ధ్యాన యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఒత్తిడితో ఉన్న జీవనాన్ని గడపుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించలేకపోతున్నామని అన్నారు. ధ్యానం, యోగాతో ఒత్తిడిని దూరం చేసుకోవడమే కాకుండా రోగాలు రాకుండా చేసుకోవచ్చన్నారు. 15 రోజులు తరగతులు ఉంటాయని యోగా గురువు గణపతి తెలిపారు. వివరాలకు ఫోన్: 90148 92969.



గౌతంనగర్ డివిజన్ ఐఎన్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



కుషాయిగూడలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు



వినాయక్‌నగర్‌లో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

మహనీయుడు.. జగ్జీవన్‌రామ్..

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నేతలు, ఆయా కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత



హెచ్‌బీకాలనీలో బీజేపీ నేత రాంప్రదీప్ తదితరులు



వైఎస్సార్ టీపీ నేత తడక జగదీశ్వర్‌గుప్తా



బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి



హెచ్‌బీకాలనీలో కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



మల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



నాచారంలో జగ్జీవరామ్ జయంతి వేడుకలు



మచ్చబొల్లారంలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



వెంకటాపురంలో కార్పొరేటర్ సబితకిషోర్



పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

అల్వాల్‌లో ఆస్పత్రి పునర్నిర్మాణ పనులు షురూ..

అల్వాల్: అల్వాల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అల్వాల్‌లో రూ. కోటి 52 లక్షలతో పట్టణ ఆరోగ్య కేంద్ర పునర్నిర్మాణ పనులను బుధవారం ఆయన స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్వాల్‌లో అతి పురాతనమైన వైద్య ఆరోగ్య కేంద్రం కావడంతో దాన్ని కూల్చివేసి నూతన భవన నిర్మాణానికి పనులు ప్రారంభించామన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ వైద్య సేవలు అందించే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పుట్ల శ్రీనివాస్, ఆనంద్, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో మెరుగైన సేవలు

మల్కాజిగిరి: మల్కాజిగిరిలోని జిల్లా ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. బుధవారం ఆస్పత్రి ఆవరణంలో నూతన బోరు పనులను ఆయన ప్రారంభించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలో ఉన్న ఇబ్బందులను సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతాయాదవ్, నాయకులు జగదీష్‌గౌడ్, పిట్ల శ్రీనివాస్, జీఎస్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, రాముయాదవ్, సత్యమూర్తి, నర్సింగ్‌రావు ఉన్నారు.



అల్వాల్‌లో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు తదితరులు



ఏరియా ఆస్పత్రిలో బోరు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నా..

హెచ్‌బీకాలనీ బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: 'ఉద్యమ నాయకుడిగా గుర్తించిన సీఎం కేసీఆర్ తనకు రెండుసార్లు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో మీలో ఒకడిగా మీ మధ్యే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నాను. ఈ నాలుగున్నర ఏళ్లలో నా ఆలోచనలకు అనుగుణంగా నాతో కలిసి పనిచేస్తూ నాపై మీరు చూపిన అభిమానం, ఆదరణ మరువలేనిది' అని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మీరు చూపుతున్న ఆత్మీయతను ఇలాగే కొనసాగించి రానున్న రోజుల్లో మరోమారు ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పిస్తారనే విశ్వాసం తనకు ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందేలా చూస్తున్నానని, ఆపదలో ఉన్న తెలంగాణ ఉద్యమ, పార్టీ నాయకుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తనవంతు సహకారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన జీవో నంబరు–58తో నియోజకవర్గంలో సుమారు వెయ్యి మందికి లబ్ధి చేకూరడం తనకు సంతోషం కలిగించిందన్నారు. అందరి సహకారంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన తీరు సంతృప్తిని కలిగించిందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి గొప్ప విజన్ కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో పనిచేసే అవకాశం రావడం అందరి అదృష్టంగా భావించాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రామారావు, గడ్డం రవికుమార్, బోదాసు రవి, దూసరి నవీన్‌గౌడ్, గుమ్మడి జంపాల్‌రెడ్డి, పూస రమేష్, గడియారం రామకృష్ణ, భాగ్యమ్మ, పర్వీన్, కృష్ణవేణి, అలివేలు, భారతి, జ్యోతి తదిరులు పాల్గొన్నారు.

9న కమ్యూనిస్టుల సమ్మేళనం

కాప్రా: ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల ఐక్యత ఆవశ్యకమని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ అన్నారు. ఉప్పల్ మండలం సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం ఏఎస్‌రావునగర్‌లోని నీలం సంజీవరెడ్డి భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి హాజరైన దామోదర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 9న కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నేతలంతా పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ, సీపీఎం సంయుక్తంగా నిర్వహించే ఈ సమ్మేళనానికి రాష్ట్ర, జాతీయ ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మేళనం రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించి తమ బలాన్ని పెంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సీపీఐ నేతలు శంకర్‌రావు, రామ్‌నారాయణ, లక్ష్మీనారాయణ, నర్సింహ, సాంబశివరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే

అల్వాల్: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వెనుక సర్వే నెంబర్–278లో మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్‌క్లబ్ భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి అందరి సహకారం అందిస్తామన్నారు. తనవంతు సాయంగా రూ.5 లక్షలను ప్రకటించారు. బీఆర్‌ఎస్ నేత జీఎస్వీ సతీష్‌కుమార్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాముయాదవ్, నాయకులు ప్రభాకర్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, గుండా నిరంజన్, జీఎస్వీ సతీష్‌కుమార్, పట్టేల శ్రీనివాస్, ప్రసాద్, బుజ్జి, నర్సింగ్, ఆగమయ్య, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



నేరేమెట్‌లో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

దశలవారీగా పనులు పూర్తి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చిలుకానగర్, ఉప్పల్ ప్రధాన రహదారిలోని శ్రీనగర్‌కాలనీ, కావేరినగర్, కల్వర్టు నిర్మాణ పనులను, శ్రీనివాస్ హైట్స్ నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు సీవరేజ్, రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో జాప్యం చేసినా.. నాణ్యత పాటించకపోయినా కాంట్రాక్ట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ గౌతమ్‌కుమార్, బద్దం భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, జగన్, గడ్డం రవికుమార్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

దొంగ అరెస్టు



రాకేష్

మల్కాజిగిరి: ఆలయంలో చోరీకి పాల్పడిన దొంగను మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. డీఐ రవిబాబు వివరాల ప్రకారం.. బీజేఆర్‌నగర్ నల్లపోచమ్మ దేవాలయం కమిటీ కోశాధికారి మహేష్ గత నెల 27వ తేదీ ఆలయం పక్కనే ఉంటున్న శంకర్‌కు దేవాలయాన్ని మూసివేయాలని చెప్పాడు. మరుసటి రోజు ఆలయం తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చోరీకి పాల్పడిన భోలక్‌పూర్‌కు చెందిన వెల్డింగ్ పనిచేసే బుడిగ రాకేష్(28)ను అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి రూ.5 వేల నగదు, రెండు ఇత్తడి దీపాలను స్వాధీనం చేసుకున్నామని డీఐ తెలిపారు.

బోడుప్పల్ మేయర్ మార్నింగ్ వాక్



సమస్యలు తెలుసుకుంటున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: మార్నింగ్ వాక్‌లో భాగంగా బుధవారం ఉదయం బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి 7వ డివిజన్ పరిధిలోని ఆంజనేయనగర్, గాయత్రీనగర్ కాలనీల్లో పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధుల్లో శానిటేషన్ సమస్యలను, రోడ్డుపైన బిల్డింగ్ మెటీరియల్, ఇళ్లలో నుంచి చెత్త బయట వేసే వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు జరిమానా విధించాలని సిబ్బందికి సూచించారు. డివిజన్‌లో ఉన్న నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సుద్ద కుంట నాలా పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాటపల్లి సత్యంరెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి.. కానీ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దన్నారు. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న లీకులకు ప్రధాన కుట్రదారు బీజేపీ అని ఆరోపించారు. పోలీసుల అదుపులో ఉన్న లీకేజీ ప్రధాన సూత్రదారి, బీజేపీ నేతలకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల సమయంలోనూ బీజేపీ పన్నిన కుయుక్తులను ప్రజలు గమనించి గుణపాఠం చెప్పినా బీజేపీ తీరు మారడం లేదన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో ఎంతటివారున్నా కఠినంగా శిక్షించి భవిష్యత్‌లో ఇలాంటి చర్యలకు తావులేకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రవికుమార్, బోదాసు రవి, సుధాకర్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.